రామకృష్ణ మఠంలో వేసవి శిబిరాలకు అడ్మిషన్లు షురూ

కవాడిగూడ: రామకృష్ణ మఠంలో వేసవి శిక్షణ శిబిరాలలో చేరేందుకు అడ్మిషన్లు జరుగుతున్నాయని మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద తెలిపారు. 4 నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు వేర్వేరుగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో చేరాలనుకునే విద్యార్థులు పాఠశాల ఐడెంటిటీ కార్డు వెంట తెచ్చుకుని రామకృష్ణ మఠంలో సంప్రదించాలన్నారు. ఏడో తరగతి విద్యార్థులకు ఈనెల 28 నుంచి మే 11 వరకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మే 12 నుంచి మే 25వరకు 'సంస్కార్'పేరిట వేసవి శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ధాన్యము, యోగాసనాలు, నైతిక విలువలకు సంబంధించిన అంశాలపై నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనెల 14 నుంచి 24 వరకు 'శ్రద్ధ'పేరిట వ్యక్తిత్వ వికాస శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 040-27627961, ఫోన్ నం. 91772 32696లో సంప్రదించాలని కోరారు.

మే 5 నుంచి బాలోత్సవం సమ్మర్ క్యాంపు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పిల్లలలో సృజనాత్మకత, విజ్ఞానం, విలువలను పెంపొందించేందుకు తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో మే 5 నుంచి 22 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బాలోత్సవ అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ క్యాంపును బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సమ్మర్ క్యాంప్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పేర్లను ఈ ఫోన్ నంబర్ల (9490068343, 9490098676)లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య, ఉపాధ్యక్షురాలు కె.సుజావతి, కవయిత్రి రూప రుక్మిణీ, ఆఫీసు కార్యదర్శి బ్రహ్మణి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన గౌతంరావు



అంబర్‌పేట: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఎస్.గౌతంరావు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని తన నివాసంలో శుక్రవారం కలిసారు. జిల్లాలో నిర్వహించే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ వ్యవహరించే విధానాలను అభ్యర్థి గౌతంరావు కేంద్ర మంత్రికి వివరించారు. విజయం సాధించడానికి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండి సంజయ్ సూచినట్లు గౌతంరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, కోశాధికారి శాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయం

కాచిగూడ: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డాక్టర్ ఎస్.గౌతంరావును గెలిపించాలని కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ కోరారు. కాచిగూడ కార్పొరేటర్ కార్యాలయానికి శుక్రవారం డాక్టర్ ఎస్.గౌతంరావు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కార్పొరేటర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, వై.అమృత, నేతలు బల్వీర్, అజయ్, యశ్వంత్, శీర్‌సాగర్, సుభాష్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్‌రావుకే మా మద్దతు..

చిక్కడపల్లి: హైదరాబాద్ స్థానిక సంస్థల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్‌రావుకు గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ తన మద్దతును తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయనను శాలువాతో సన్మానించారు. జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ శంకర్‌యాదవ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, నాయకులు నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, సాయికుమార్, సంతోష్‌లు పాల్గొన్నారు.

మారుతీదివాకర్‌కు అవార్డు



అంబర్‌పేట: జీహెచ్‌ఎంసీ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆస్తిపన్ను వసూలు చేసిన సర్కిల్–16 అధికారులకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అభినందించారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సర్కిల్–16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతీదివాకర్‌కు 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ ఆస్తిపన్ను వసూలు డీఎంసీగా అవార్డు అందించారు. ఈ సందర్భంగా డీఎంసీ మాట్లాడుతూ... ఈ అవార్డు తమ సర్కిల్ సిబ్బంది సహకారంతో దక్కిందన్నారు. ఎర్లీ బర్డ్ స్కీమ్ సహకారంతో మరింత ఆస్తిపన్ను వసూలు కృషి చేస్తానన్నారు.

బీజేపీ ఆవిర్భావ వేడుకలు

ముషీరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతోందని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ అన్నారు. వైఎస్ఆర్ పార్కు వీధిలో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రధాని మోదీ స్ఫూర్తితో గత నాలుగేళ్లలో ముషీరాబాద్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

ఇందిరాపార్క్ చౌరస్తాలో పూలే జయంతి వేడుకల్లో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, డా.కె.లక్ష్మణ్, కార్పొరేటర్ రచన శ్రీ





గాంధీనగర్ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పావని, నేతలు



స్ఫూర్తి ప్రదాత పూలే..



అరుంధతినగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జైసింహ

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అలీకేఫ్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

సామాజిక పరివర్తన పితామహుడు, మహాతత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు తమ పరిధిలోని పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. పూలే వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి ఆద్యుడన్నారు. బహుజనోద్ధరణకు జీవితాంతం శ్రమించిన సామాజికవేత్త అని కొనియాడారు. పూలే ఆశయాల సాధన కోసం, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం



అరుంధతినగర్ బస్తీలో... బీఆర్‌ఎస్ నాయకులు



అంబర్‌పేటలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు



అలీకేఫ్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నల్లకుంట మాజీ కార్పొరేటర్ వనం రమేష్



నివాళులర్పిస్తున్న ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్









జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత నాగేష్‌ముదిరాజ్



అడిక్‌మెట్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ తదితరులు



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్



బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మాదేశి రాజేందర్‌కు పూలే అవార్డును అందజేస్తున్న నాయకులు



అశోక్‌నగర్ చౌరస్తాలో... కాంగ్రెస్ నాయకులు

మారోజు వీరన్న ఆశయాలను సాధిస్తాం



దళిత బహుజన రాజ్యాధికార సమైక్య సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ గుడిపల్లి రవి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బహుజన విప్లవ వీరుడు మారోజు వీరన్న ఆశయాలను సాధిస్తామని... అందుకు బహుజనులలో చైతన్యం తీసుకొచ్చి రాజ్యాధికారాన్ని సాధిస్తామని దళిత బహుజన రాజ్యాధికార సమైక్య తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి రవి అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన రాజ్యాధికార సమైక్య ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గుడిపల్లి రవి మాట్లాడుతూ... 'మా వాడలో మా రాజ్యం'లక్ష్యసాధనకు అలుపెరగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కింది కులాలకు రాజ్యాధికారం రాకుండా అగ్రకులాల వారు అడ్డుకుంటున్నారని విమర్శించారు. గ్రామస్థాయిలో కులాన్ని, ధనాన్ని బద్దలు కొడితేనే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందన్నారు. ఒక దేశం మరొక దేశాన్ని.. ఒక కులం మరొక కులాన్ని.. ఒక జాతి మరొక జాతిని.. ఒక తెగ మరొక తెగని.. పరిపాలించే అధికారం ఎన్నటికీ లేదన్నారు. అందుకే మారోజు వీరన్న మా తండాలో మా రాజ్యం అని పిలుపునిచ్చినందుకే తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడాయని తెలిపారు. సమైక్య కోకన్వీనర్లు గట్ల రాజయ్య, రాజక్క, సలహాదారులు దైవ వెంకన్న, జన్ను అనిల్, నల్ల కరుణ, శనిగారం భిక్షపతి, మట్టిపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటూ మతసామరస్యాన్ని కాపాడాలి

సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పావల్లి



ముషీరాబాద్: ఐక్యంగా ఉన్నప్పుడే శాంతి నెలకొంటుందని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పావల్లి అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని కషిష్ ఫంక్షన్‌హాల్‌లో చిక్కడపల్లి జోన్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి శోభాయాత్రను పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ శిల్పావల్లి మాట్లాడుతూ... ఇరువర్గాల ప్రజల ఐక్యంగా పండుగలను జరుపుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలన్నారు. కలిసికట్టుగా శాంతియుత వాతావారణంలో పండుగలు జరుపుకుంటూ మన పిల్లలకు, సమాజానికి మంచి సందేశాన్ని అందించాలని కోరారు. పండుగల సందర్భంగా నిర్వహించే ర్యాలీలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. అంతేకానీ సోషల్ మీడియాలలో ఒకరిని తక్కువ చేస్తూ పోస్టులు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. మతాలు వేరైనా అందరం ఒక్కటే.. అనేది గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ రాంబాబు, డీఐ, ఎస్సైలు, పీస్ కమిటీ నేతలు ఎం.నవీన్‌గౌడ్, నల్లవెల్లి అంజిరెడ్డి, మహ్మద్ ఆలీ, జహంగీర్, ఖదీర్, అక్తర్, నూర్, శంకర్‌గౌడ్, గడ్డం నవీన్, దీక్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి



ముషీరాబాద్: కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ తరఫున గోల్కొండ ఎక్స్ రోడ్‌లో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ నిరసనలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నాగలక్ష్మి, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ.పద్మ, వై.వరలక్ష్మి పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ పేదలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. ఒక వైపు నిత్యావసరాల ధరలు పెరిగి ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. 'అచ్చే దిన్..'అని చెప్పేది ఆదానీ, అంబానీలకు మాత్రమేనని విమర్శించారు. కేంద్రం ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర నాయకులు శారద, విమల, లక్ష్మి, వెంకటమ్మ, రాధిక, లత, రోజా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్



అంబర్‌పేట: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ అధిష్టానం ఆలయ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు బాగ్‌అంబర్‌పేట డివిజన్ పార్టీ నాయకులు శుక్రవారం ఆలయాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి జన్మోత్సవం



అంబర్‌పేట: అయ్యప్పస్వామి జన్మోత్సవ వేడుకలు శుక్రవారం బాగ్‌అంబర్‌పేట గురువాయుర్ ఆలయంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్పస్వామికి జరిగిన పూజల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గోల్నాకలో జరిగిన పూజల్లో కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

జనగణనలో కులగణన చేయాలి

తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్



చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో జోతిబాపూలేకు నివాళులర్పిస్తున్న బాలరాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, నారాయణగౌడ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశ వ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో కులగణన చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ డిమాండ్ చేశారు. బీసీల ఆరాధ్యుడు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జోతిబా పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. శుక్రవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో జోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో బీసీల మహా గర్జన చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్రంలో స్వేచ్ఛగా అమలు చేసుకునేందుకు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు కోరారు. పదేళ్లలో బీసీల ఉసెత్తని బీఆర్‌ఎస్‌కు పూలే గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కురుకుపోయి దాని నుంచి బయటపడేందుకే ఎమ్మెల్సీ కవిత పూలేను వాడుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, వివిధ సంఘాల నాయకులు దుర్గయ్య గౌడ్, శ్రీనివాస్, విజయకుమార్‌గౌడ్, శేఖర్, వెంకటేష్‌గౌడ్, నగేష్‌గౌడ్, హర్షవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కాచిగూడ: ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి సత్వర పరిష్కారం చూపేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం చేపడుతున్నట్లు బర్కత్‌పుర డిపో మేనేజర్ ఆర్.మంజులరెడ్డి తెలిపారు. ఈ నెల 12న సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు ప్రయాణికులు ఫోన్ (90004 06069)లో ఫిర్యాదులు, సలహాలు, సూచనలు చేయాలని కోరారు.

ప్రతి బస్తీలో గులాబీ జెండా ఎగురవేయాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈనెల 27వ తేదీన కాచిగూడ డివిజన్‌లోని ప్రతి బస్తీలో గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి ఎకె భవన్‌లో పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ జెండాలను ఎగురవేయడానికి జెండా గద్దెలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్ నుంచి 50 బస్సులకు తగ్గకుండా కార్యకర్తలకు తరలిరావాలని కోరారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో పార్టీ జెండాను ఉదయం 9 గంటల వరకు ఎగురవేసి వరంగల్‌కు బస్సుల్లో బయలుదేరాలని సూచించారు.

◆ కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగట్టాలన్నారు. పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, పార్టీ కార్యకర్తలకు తిరిగి మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్ యాదవ్, సునిల్ బిడ్లాన్, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, బి.కృష్ణాగౌడ్, సింగిరాల మహేందర్ నాయి, బాలకృష్ణ, నర్సింహారెడ్డి, రాజేష్, బద్దుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బహిరంగ సభను విజయవంతం చేస్తాం

అంబర్‌పేట: బీఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నట్లు అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్‌తో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న పార్టీ సభకు డివిజన్‌ను భారీ ఎత్తున తరలివెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు. భారీ ఎత్తున బహిరంగ సభకు తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు లవంగం అంజనేయులు, జాఫర్, సింగజోగి శ్రీనివాస్, జాకిబాబు, మహేశ్ ముదిరాజ్, మల్లికార్జున్ యాదవ్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడ డివిజన్ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు